# ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారు

## బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు

ఖమ్మం, అక్టోబర్ 22: ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారు తప్ప.. చౌకబారు వ్యక్తులను ఆదరించరని బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేటు హోటల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం అని చెప్పుకునే తుమ్మలకు ఖమ్మం ప్రజలపై ప్రేమ లేదని, ఎక్కడా అవకాశం లేకపోయేసరికి ఖమ్మం వచ్చిన సంగతి ఖమ్మం ప్రజలకు తెలుసునన్నారు. గోదావరి జలాలతో పాలేరు ప్రజల కాళ్లు కడుగుతానని చెప్పిన తుమ్మల పాలేరులో కాకుండా ఖమ్మం ఎలా వచ్చారని ప్రశ్నించారు. పువ్వాడ కుటుంబం యాభై సంవత్సరాల నుంచి ఖమ్మం వదిలి వెళ్లలేదని, ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ఖమ్మం వదలలేదన్నారు. అజయ్‌కుమార్ వేల కోట్లతో ఖమ్మం అభివృద్ధి చేశారని పగడాల అన్నారు. రాజకీయ నిరుద్యోగులను పక్కన బెట్టుకొని పంక్షన్ల దగ్గర, ఆలయాల దగ్గర కలిసిన వ్యక్తులను కాంగ్రెస్‌లో చేరినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తగదన్నారు. షేక్ హ్యాండ్ ఇస్తే సంఘీబావం తెలుతున్నారని ప్రచారం చేసుకోవడం ఆయన నీతి మాలిన విధానానికి నిదర్శనమని అన్నారు. తుమ్మల బూతుపురాణంతో ప్రజలు ఆయనను అస్యహించుకుంటున్నారని అన్నారు. ఎన్నికల్లో తుమ్మలకు గుణపాఠం తప్పదని, కార్పొరేటర్లు అందరూ అజయ్‌తో ఉన్నారని, కల్లబొల్లి మాటలు నమ్మరని అన్నారు.

**చంద్రబాబు మద్దతు కేసీఆర్‌కే..**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో తెలంగాణ అభివృద్ధిని కీర్తించారని, ఆయన కేసీఆర్‌కే మద్దతు ఇచ్చారని, రెండు రోజుల క్రితం తెలుగుదేశం నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తాళ్లూరి జీవన్‌కుమార్ అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు తన చేతిని ఎవరి చేతిలో పెట్టారని, 40 ఏండ్ల రాజకీయ చరిత్రలో కాంగ్రెస్‌పై పోటీ చేసిన వ్యక్తి ఈ రోజున అదే పార్టీ నుంచి ఎలా పోటీ చేస్తారని ప్రశ్నించారు. కార్పొరేటర్ నీరజ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్పొరేటర్లందరూ నిప్పులా ఉన్నారని అన్నారు. పువ్వాడ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మేకల సుగుణారావు మాట్లాడుతూ.. తుమ్మలకు కుడి, ఎడమ ఉన్నది రౌడీషీటర్లు అన్నారు. ఎవరి మీద ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పాలని, డీసీసీబీలో కోట్లు దండుకున్నది ఎవరో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల నాగేశ్వరరావు, సరిపూడి సతీశ్ మాట్లాడుతూ.. సరిపుడి తులశమ్మ చనిపోతే పరామర్శకు వచ్చిన తుమ్మలకు షేక్ హ్యాండ్ ఇస్తే తాము సంఘీభావం తెలిపినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సరైనది కాదన్నారు. తామంతా అజయ్‌కుమార్‌తోనే ఉన్నామని అన్నారు. సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, వల్లభనేని రామారావు, ఎలినేని వెంకటరమణ, నాగుల్ మీరా, కృష్ణ, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు

## బూత్ లెవల్ కమిటీ సమావేశాల్లో మంత్రి



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 22: బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం వేర్వేరుగా జరిగిన వన్‌టౌన్, త్రీటౌన్ బూత్ లెవల్ కమిటీ సమావేశాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ కమిటీ సభ్యులు, బూత్ లెవల్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**48వ డివిజన్‌లో అన్నదానం**

ఖమ్మం, అక్టోబర్ 22: ఖమ్మం నగరంలోని 48వ డివిజన్లో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి నగర్‌లో స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం పాల్గొన్నారు.

## నియోజకర్గాల ఇన్‌చార్జిల సమావేశంలో ఎంపీ నామా, సుడా చైర్మన్



సమావేశంలో పాల్గొన్న ఎంపీ నామా, సుడా చైర్మన్

ఖమ్మం, అక్టోబర్ 22: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అధ్వర్యంలో కొనసాగుతున్న అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జిల సమావేశంలో ఖమ్మం నియోజకవర్గం నుంచి ఎంపీ నామా నాగేశ్వరరావు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభం



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మేయర్ నీరజ

రఘునాథపాలెం, అక్టోబర్ 22: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం ప్రకాశ్‌నగర్‌లో బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాభావానీ మాత మండపం వద్ద ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ పునకొల్లు నీరజ ప్రారంభించారు. డివిజన్ కార్పొరేటర్ గజ్జెల వెంకన్న, మాజీ కార్పొరేటర్ కొప్పెర నర్సింహారావు, గడపాటి ముత్యాలు, ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు, సీహెచ్ అలేఖ్య, రామ లక్ష్మమ్మ, ధనలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ల్యాప్‌టాప్ బహూకరణ



విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందిస్తున్న దాతలు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 22: ఇంజినీరింగ్ చదువుతున్న సాయిశ్రీకి చదువుకునేందుకు ఉపయోగపడేందుకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆదివారం ఖమ్మంలో ల్యాప్‌టాప్ అందజేశారు. బిక్కసాని వెంకటరత్నం పురుషోత్తం, పుతుంబాక కమలా ప్రసాదరావు రూ.45వేల విలువైన ల్యాప్‌టాప్‌ను విద్యార్థినికి అందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, సాదు లక్ష్మణరావు, పురుషోత్తం, మద్దినేని ప్రసాదరావు, వనజ, కృష్ణకుమారి, సురేశ్, రమణారావు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మం, అక్టోబర్ 22: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి ఆదివారం నగరంలోని 20వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ప్రతి ఇంటికి వెళ్లి మంత్రి అజయ్ చేసిన అభివృద్ధిని వివరించారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ఖమ్మంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. మరింత అభివృద్ధి జరగాలంటే అజయ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంతలక్ష్మి, సుడా డైరెక్టర్, బీఆర్ఎస్ నగర మహిళా కమిటీ ఇన్‌ఛార్జి కొల్లు పద్మ, బీఆర్ఎస్ నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.



20వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

# సందడిగా 'సద్దుల బతుకమ్మ'

## ఖమ్మం, అర్బన్‌లో అంబరాన్నంటిన సంబరాలు



బతుకమ్మలను తీసుకొస్తున్న మహిళలు

రఘునాథపాలెం, అక్టోబర్ 22: ఖమ్మంలో సద్దుల బతుకమ్మ సంబురాలు ఆదివారం అంబరాన్నంటాయి. వీధులన్నీ బతుకమ్మ ఆటపాటలతో మార్మోగాయి. ఉదయం నుంచే ఆడబిడ్డలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో.. అంటూ గౌరమ్మ తల్లి పోయిరావమ్మా.. అంటూ ఆడిపాడారు. ఖమ్మం నగరంలోని పాండురంగాపురంలో ఉన్న రామలింగేశ్వర ఆలయంలో సద్దుల బతుకమ్మ వేడకలు కోలాహలంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డీజే పాటలకు స్టెప్పు లేస్తూ మహిళలు బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు. చైర్మన్ బీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బీ ఉపేందర్, కుర్రా మాధవరావు, శీలం శ్రీను, జీ గోపి, బోయిన సురేశ్, మోరం వీరన్న, అన్నారపు శ్రీను, కొట్టే నాగేంద్రబాబు, కే.ఉపేంద్రాచారి, గూడూరు శ్రీను, యల్లంకి నర్సింహారావు, ముక్కపాటి శ్రీను, మేదరమెట్ల శ్రీను, కృష్ణారెడ్డి, శీలం తిరుపతిరావు, అంకిరెడ్డి లింగయ్య, హతీరాం, చిర్రా రాంబాబు, బండారు జోగయ్య పాల్గొన్నారు.



రఘునాథపాలెం : పాండురంగాపురంలో..



కాల్వొడ్డు మున్నేటి వద్ద జనసందోహం



బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళలు



రఘునాథపాలెం : గణేశ్ టౌన్‌షిప్‌లో..